విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 15 డిసెంబరు, 2025 4 పేజీలు

సాంస్కృతిక మేళాను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సంతపేటలోని జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా సమితి సమావేశం ఆదివారంజిల్లా అధ్యక్షులు గుది విజయకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూసిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కోవూరులోని సాయిబాబా గుడి పక్కన వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ నిర్వహించే జిల్లా స్థాయి సాంస్కృతిక మేళాను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి నాయకులకు వివరించారు. వంద సంవత్సరాల కాలంలో నిలబడి చేసిన పోరాటాలు సాధించిన విజయాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజల్లోకి సిపిఐ భావజాలాన్ని తీసుకువెళ్లే విధంగా పనిచేయాలని కోరారు అదేవిధంగా కోవూరులో నిర్వహించే సాంస్కృతిక మేళాను కూడా జిల్లాలో ఉండే అన్ని రంగాల కళాకారులను కలుపుకొని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజానాట్యమండలికి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా మీ కార్యక్రమ లను రూపకల్పన చేసుకోవాలని దానికి సిపిఐ ఎల్లప్పుడూ మీకు అండదండలు అందిస్తుందని అన్నారు అదేవిధంగా జనవరి 18వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరుగు సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు జిల్లా నుంచి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు అదేవిధంగా మన జిల్లాలో కళాకారులున్న గ్రామాలలో వీలైనన్ని చోట్ల కళాకారులకు విభేసభ్యత్వం ఇవ్వడంతో పాటు అక్కడ జెండాలు ఎగరవేసే కార్యక్రమాలను కూడా రూపొందించాలని ఈ వంద సంవత్సరాల సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అందువలన మన జిల్లాలో కూడా 100 జండాలు డిసెంబర్ 26వ తేదీ నాటికి ఎగరేసే విధంగా కృషి చేయాలని అందులో ప్రజానాట్యమండలి పాత్ర కీలకంగా ఉండాలని పిలుపునిచ్చారు పై కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలా మోహన్ ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు ప్రజానాట్యమలి జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య కోశాధికారి షేక్ షబ్బీర్ భాష బాబు రమేష్ సంజన స్వప్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. కళాకారులను కలుపుకొని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజానాట్యమండలికి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా మీ కార్యక్రమ లను రూపకల్పన చేసుకోవాలని దానికి సిపిఐ ఎల్లప్పుడూ మీకు అండదండలు అందిస్తుందని అన్నారు అదేవిధంగా జనవరి 18వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరుగు సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు జిల్లా నుంచి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు అదేవిధంగా మన జిల్లాలో కళాకారులున్న గ్రామాలలో వీలైనన్ని చోట్ల కళాకారులకు విభేసభ్యత్వం ఇవ్వడంతో పాటు అక్కడ జెండాలు ఎగరవేసే కార్యక్రమాలను కూడా రూపొందించాలని ఈ వంద సంవత్సరాల సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అందువలన మన జిల్లాలో కూడా 100 జండాలు డిసెంబర్ 26వ తేదీ నాటికి ఎగరేసే విధంగా కృషి చేయాలని అందులో ప్రజానాట్యమండలి పాత్ర కీలకంగా ఉండాలని పిలుపునిచ్చారు పై కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలా మోహన్ ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు ప్రజానాట్యమలి జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య కోశాధికారి షేక్ షబ్బీర్ భాష బాబు రమేష్ సంజన స్వప్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమాన్ని సమ్మిళితం చేసుకుంటూ

ముందుకు పోతున్న కూటమి ప్రభుత్వం: మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళితం చేసుకుంటూ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంగం మండలం మాక్తాపురం గ్రామంలో రూ. 63 లక్షలతో నూత నంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అలాగే 32 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి భూమి పూజ చేశారు.గ్రామానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని శివాలయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సందర్శించారు. శివాలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సహకారం అందించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా, దేవాదాయశాఖ అధికారులను పంపించిఅంచనాలు తయారు చేయించి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 18 నెలల కాలంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూ కోట్లాది రూపాయలతో గ్రామాల్లో మౌలిక వసతులకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మక్కా పురం గ్రామంలో ఈ ఒక్క రోజే అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ ఒక్క గ్రామంలోనే ప్రతి నెలా 209మందికి 1.33 కోట్లు సామాజిక పింఛన్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 11మందికి 15వేలు చొప్పున చెల్లించినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 182 మందికి 27.30 లక్షలు జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 66 లక్షల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. ఒక్క సంగం మండలంలోనే 143 వివిధ పనులకు 12.96 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు

2

మేత పోరంబోకు భూములను ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వడం అన్యాయం

: రైతు జిల్లా సహాయ కార్యదర్శి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో రైతులకు ఇచ్చిన మేత పోరంబోకు భూములను ప్రవేట్ వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తామనడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ రైతు జిల్లా సహాయ కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ అన్నారు.జిల్లా సహాయక కార్యదర్శి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా లో, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కొండలు, మేత పోరంబోకు భూములు తదితర ప్రజా సామూహిక అవసరాల కోసం రిజర్వు చేసిన ప్రభుత్వ భూములను,నెల్లూరు జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు మరియు అన్ని మండలాల తహసీల్దార్ల ఆదేశాల మేరకు పోరంబోకు భూములను,గ్రామ పంచాయితీ తీర్మానాల ద్వారా భూములుగా మార్చేందుకు లేఖలను పంచాయతీ అధికారులకు, గ్రామ పరిపాలనా అధికారులకు పంపారు. ఆత్మకూరు నియోజకవర్గం లో ని ఏ స్ పేట మండలం శ్రీ కొలను గ్రామ సర్వే నంబర్ 411లో 32 ఎకరాలు పశువుల మేత పోరంబోకు భూమిని, %బాఔ% భూమిగా మార్చమని ప్రతిపాదనలు పంపే నిమిత్తం పంచాయితీ తీర్మానం పంపాలని తేదీ 14- 11- 20 25 న ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే శ్రీకొలను గ్రామంలోని రైతాంగం గ్రామీణ స్థాయిలో పశువుల పెంపకమే జీవనాధారంగా ఉన్న రైతులు ప్రతి కుటుంబానికి పాడి కొరకు ఎన్నో కొన్ని పశువుల పెంపకం అలవాటుగా ఉన్న ప్రాంతాలలో మన పూర్వీకులు మేత పోరంబోకు స్థలాలను గ్రామ అవసరాల కోసం ఇచ్చారని అటువంటి భూములను ప్రధానమంత్రి కుసుమ సోలార్ పవర్ ప్రాజెక్ట్ కొరకు సేకరించడం అన్యాయమని ఈ విషయంపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు.అదేవిదంగా 2025 వ సంవత్సరం నవంబరు నెల మర్రిపాడు మండలం కదిరినేని పల్లె గ్రామ ప్రజలకు తెలియకుండానే రిలయన్స్ ఇండస్ట్రీస్ వారికి ఈ గ్రామంలో 400 ఎకరాల భూమిని వయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం కొరకు కేటాయించినట్లు పత్రికలలో తెలుసుకున్న గ్రామస్తులు తీవ్రంగా స్పందించారు.అదేవిదంగా ఉదయగిరి మండలం బండగాని పల్లె గ్రామంలోఅక్టోబరు 3నుండి నవంబరు 11 ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని గ్రామంలోని ఇంటి గోడల మీద ఇంగ్లీషులో ముద్రించిన నోటీసు కాపీని అతికించారు. ఆ ఇది అన్యాయమని మాట్లాడిన గ్రామంలో ప్రజా సంఘ నాయకుడు కాకు వెంకటయ్యను ముందస్తుగా పోలీస్ స్టేషన్కు పిలిపించి ప్రజాభిప్రాయ సేకరణలో ఎటువంటి అల్లర్లు చేపట్టకూడదని వార్నింగ్ ఇచ్చి పంపారు. బండగానెపల్లె గ్రామంలో విలువైన క్వార్ట్జ్ నిలువలు ఉన్న కొండను ఇండోసోల్ కంపెనీ వారికి ఒక సంవత్సరానికి99,900 టన్నులు రాయిని తరలించుకునేందుకు అనుమతులు ఇచ్చారు. ఈ క్వార్ట్జ్ రాయి బహిరంగ మార్కెట్ లో 10 వేల రూపాయలకు పైగా ఉన్నట్లు సమాచారం అయితే ఇండో సోల్ కంపెనీ వారికి ఒక టన్ను 125 రూపాయలకు ఒక సంవత్సరానికి లక్ష టన్నుల రాయిని తరలించేందుకు అనుమతులు ఇచ్చారు. బహిరంగ మార్కెట్లో ధరకు ప్రభుత్వం ఇచ్చిన ధరకు వ్యత్యాసాన్ని గమనించండి లక్ష టన్నులకు 10,000 రూపాయలు తేడా ఉంటుందని నిపుణుల అభిప్రాయం. లక్షల కోట్ల రూపాయల దోపిడీకి తెర లేచిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ మూడు గ్రామాలలో పరిస్థితులను గమనిస్తే నెల్లూరు జిల్లాలో గతంలో వేల ఎకరాలను సేకరించిన ప్రభుత్వం వాటిని కార్పొరేట్ శక్తులకు అప్పగించి వాటిని బ్యాంకులలో తనాకా పెట్టి వేలకోట్ల రూపాయలు లాభం పొంది రైతులకు ఏమాత్రం ఉపయోగపడకుండా, ఈ ప్రభుత్వాలు రైతులను ఇబ్బందికి గురిచేస్తూ వారి కన్నీటితో సోలార్ ప్రాజెక్టు, వయో గ్యాస్ ప్రాజెక్టు నిర్మించుకుంటామనడం అన్యాయం అని రైతు జిల్లా సహాయ కార్యదర్శి ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇప్పుడు గ్రామీణ స్థాయిలో సాధారణ ప్రజానీకానికి రైతాంగానికి అనేక అవసరాలకు ఉపయోగపడుతున్న కొండ మేత వాగు పోరంబోకు స్థలాలను నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ రిలయన్స్ ఇండోసోల్ కంపెనీలకు ప్రజలకు తెలియకుండానే అప్పగించడం అన్యాయం,సంపద సృష్టించడం అంటే ఉత్పాదనలో ప్రజలను భాగస్వాములను చేసి సంపదను పెంచడం ఆమోదయోగ్యం,ఆస్తులను విక్రయించి సంపదను సృష్టిస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గ్రామీణ స్థాయిలో రైతాంగానికి ఉపయోగపడుతున్న ఈ భూములను ఏ పరిస్థితులలో అప్పగించకూడదని అలా అప్పగించడం దుర్మార్గమని ఈ ఉత్తర్వులను కలెక్టర్ వెంటనే వెనక్కు తీసుకోవాలని గ్రామీణ భూ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేస్తూ, లేదంటే ముందు ముందు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా రైతులు మరియు రైతు సంఘాలు ఏకమై మాకు న్యాయం జరిగే వరకు నిరసనగా రైతులందరూ ఉద్యమాలను నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము తరపున డిమాండ్ చేశారు.

వెంకటగిరికి డయాలసిస్ సెంటర్ మంజూరు

విశాలాంధ్ర -రాపూరు : ప్రధానమంత్రి జాతీయ దయాలసిస్ కార్యక్రమం క్రింద వెంకటగిరిలో కేంద్ర ప్రభుత్వం కొత్త దయాలసిస్ సెంటర్‌ని మంజూరి చేసింది. వెంకటగిరి దయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కి, వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణకి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజ కవర్గ ఇంచార్జ్ ఎస్ఎస్ఆర్ నాయు డుకి రాపూరుమండల బీజేపీ తరు పున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సెంటర్‌ను అందరూ ఉపయోగించు కోవల సిందిగా కోరుచున్నామని రాపూరు మండల బీజేపీ అధ్యక్షులు దూడల పెంచలయ్య తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కావలి: ఈరోజు ఉదయం టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి. వెంకట క్రిష్ణారెడ్డి చేతులమీదుగా టి.వి.ఎస్. ట్రస్ట్-2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గపు ఎమ్మెల్యే మాట్లాడుతూ తోట. వెంకటేశ్వర్లు తన తండ్రి ఆశయాలను ప్రజలకు చేరువ చేసేందుకు టీవీఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి, ప్రజలకు నిరంతరం సేవలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ ట్రస్ట్ ముమ్ముందు అనేక సేవలు ప్రజలకు అందించాలని, ఈ ట్రెస్ట్ కు భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రెటరి గాదిరెడ్డి. హరినాథ్, మీకోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి. దిలీప్ కుమార్, ట్రస్ట్ శ్రేయోభిలాషులు రాచగిరి. బాబ్జి, గునకల. శివయ్య, అమిరిశెట్టి. హజరతయ్య, సామాజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి, పి.వి.ఎస్. సుధాకర రావు, మాజీ జె.బి కాలేజ్ లెక్చరర్ డి. సుబ్బారావు, తిరుమలశెట్టి. లక్ష్మీనారాయణ, మందవ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కావలి: డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరుమీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, ఒక్కొక్కరికి 60 రూపాయలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త, మోడరన్ ఎక్స్ టైల్స్ అధినేత నరసింహారావు మాట్లాడుతూ డి.ఆర్ గారు గొప్ప మానవతావాది అని,విద్యాప్రదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని, చదువుకు మించిన ఆస్తి లేదని, సంపద ఆస్తులు కరిగి పోవచ్చుని, కానీ చదువు తరగని ఆస్తి అని, నేను జవహర్ భారతి పూర్వ విద్యార్థి నైనందుకు గర్వపడుతున్నాని, నేను విద్యతోపాటు సంస్కారం, సేవాభావం మా గురువుల ద్వారా నేర్చుకున్నానని, అదే నా అభివృద్ధికి పునాది అని తెలిపారు. డి.ఆర్ మార్గంలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెల్పారు. సేవాసమితిలోని వృద్ధులకు తన స్వీయ నిధులతో నరసింహారావు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, నరసింహారావు సతీమణి నీరజ, కోడలు దివ్య, సేవాసమితి చైర్ పర్సన్ దొడ్ల లక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ , సతీష్ సింగ్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కోటి కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-లింగసముద్రం: అధ్యక్షులు శ్రీ కూనపులి శ్రీకాంత్ శర్మ గారి సలహా సూచనల మేరకు వెలుగొండ క్షేత్రమునందు గల "శ్రీలక్ష్మి వెంకటేశ్వర బ్రాహ్మణ అన్న సత్ర సేవా సంఘం" వారు మంగళవారం రోజు నిర్వహించ బోయే "ముక్కోటి ఏకాదశి" కి సంబంధించిన కరపత్రాలను ఆదివారం మొగిలిచర్ల శ్రీ దత్తాత్రేయ స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమం అనంతరం సత్రమునకు ఎంతో సహాయ సహకారములు అందించిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మందిరం ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ వారి ధర్మపత్ని జయలక్ష్మిగార్ల చిరు సన్మాన అనంతరం వారి ద్వారా కరపత్రములను ఆవిష్కరించటం జరిగింది ఈ కార్యక్రమంలో సత్రం ప్రధాన కార్యదర్శి: చక్కిలం మురళీకృష్ణటెజరర్ పి వి ల్ నాగరాజు నిర్వహణ కార్యదర్శులు: అయినంపూడి చంద్రశేఖర్, వెలిదండ సాయిసుబ్బారావు, ధూళిపాళ్ళ మధు,సాధు చలపతిరావు, మారెళ్ల నాగేశ్వరరావు, మరియు పవని మురళీధరరావు,వేమూరి రామశాస్త్రి, ఓరుగంటి కామేశ్వరశర్మ, చీమలమర్రి నాగప్రసాద్, పిడూరి రామచంద్రరావు, ధూళిపాళ్ళ రమణమూర్తి, రామచంద్రుని రామసుబ్బయ్య పాల్గొన్నారుదత్తపీఠం మొగిలిచర్ల పూజారులు కుమార్ సాయి యశ్వంత్ పాల్గొన్నారు

ఇరిగేషన్ పనులపై సిబిఐ విచారణ చేయించాలి: కాకాణి

విశాలాంధ్ర - పొదలకూరు: సోమిరెడ్డికి నీతి, జాతి ఉంటే, గత ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ పనులపై, ఇప్పటి ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ పనుల దొంగ బిల్లుల పై సిబిఐ విచారణ జరిపే దమ్ము, ధైర్యముందా! అంటూ మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. పొదలకూరు మండలం నల్లపాలెం గ్రామంలో ఆదివారం అయిన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి తన మాటల్లో నిజాయితీ నిరూపించుకోవడానికి షట్టర్లు బిగించకుండా దొంగ బిల్లులు చేసుకున్నారంటూ వ్యాఖ్యలు చేయడం మాని, పూర్తిస్థాయి విచారణ జరిపించి, దోషులైన వారిపై చర్యలు తీసుకునే దమ్ముందా అని ప్రశ్నించారు. సోమిరెడ్డి పనులు చేయకుండానే, మోంథా తుఫాను పేరిట 16 కోట్ల 90 లక్షల రూపాయలు దోచుకునేందుకు రంగం సిద్ధం చేశాడన్నారు. సోమిరెడ్డి నిన్న చేసిన ఆరోపణలకు కట్టుబడి, కనీసం షట్టర్ పనుల మంజూరు, పనిచేసిన కాంట్రాక్టర్లు, బిల్లులు చేసిన ఇంజనీర్ల పైన అయిన సిబిఐ విచారణ జరిపించగలడా అని ప్రశ్నించారు.సోమిరెడ్డి నీచమైన ఆలోచన చూస్తుంటే, సోమిరెడ్డి కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి, వారి నుండి పర్సంటేజీలు రాబట్టుకునే పనిలో ఉన్నట్లున్నాడన్నారు.సోమిరెడ్డికి రోషం, పౌరుషం ఏమాత్రం లేదు కాబట్టే, ఏదో చేస్తానని ప్రగల్భాలు పలుకుతూ, డబ్బు చూపిస్తే, దాసోహం అంటున్నాడన్నారు.సోమిరెడ్డి అవినీతిని గమనిస్తున్న ప్రజలు లోకుల సొత్తు కోసమే సోమిరెడ్డి పుట్టాడా!.. అని మాట్లాడుకుంటున్నారన్నారు.సోమిరెడ్డికి సర్వేపల్లిలో వ్యాపార కార్యకలాపాలు చేసే ప్రతి ఒక్కరూ, నెలవారి కప్పం కట్టాల్సిందేనన్నారు.సోమిరెడ్డి బూడిద బంకర్ల నుండి 300 రూపాయల చొప్పున దారి దోపిడీకి పాల్పడుతూ, పామాయిల్ అసోసియేషన్ ద్వారా కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్నాడన్నారు. సోమిరెడ్డికి వంతపాడిన అధికారులపైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల్లో, రైతుల సమక్షంలోనే బహిరంగ విచారణ చేపట్టి అవినీతిని రుజువు చేసి, చర్యలు చేపడతామని తెలిపారు.ఇరిగేషన్ పనుల దొంగ బిల్లులలో సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకుతో పాటు, ఎంతమంది ఇంజనీర్లు జైళ్లకు వెళ్తారో ప్రజలే చూస్తారన్నారు.ఇరిగేషన్ పనుల దొంగ బిల్లులకు సంబంధించి, పదవి విరమణ చేసిన అధికారులైనా, అవినీతి రుజువైతే, శిక్షకు గురికాక తప్పదన్నారు. సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే, సోమిరెడ్డి.. ఖబడ్దార్! అని హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు.సర్వేపల్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఏ అవసరం వచ్చినా కాపలాదారుడిగా వ్యవహరిస్తానని మనవి చేస్తున్నానన్నారు.

నెల్లూరులో ప్రశాంత్ ఫెర్టిలిటీ అండ్ విమెన్ సెంటర్

ప్రారంభించిన డాక్టర్ హరిప్రియ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మూడు దశాబ్దాలకు పైగా సంతాన సాఫల్యత, పునరుత్పత్తి వైద్యాల్లో అగ్రగామిగా వున్న ప్రశాంత్ ఫెర్టిలిటీ సెంటర్ ను నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లో ఆదివారం నెల్లూరులో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిభార్య సుజిత రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, ఐ ఎం ఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మస్తాన్ బాషా తదితరులు హాజరయ్యారు.ఇంతటి ప్రపంచస్థాయి ఐవిఎఫ్ చికిత్స కేంద్రాన్ని నెల్లూరు ప్రాంత ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చి నందుకు డా. గీతా హరిప్రియను అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ సరికొత్త, సాంకేతిక అధునాతనమైన కేంద్రం, ఈ ప్రాంతంలో కుటుంబాలకు ప్రశాంత్ ఫెర్టిలిటీవారి ప్రపంచస్థాయి సంతాన సాఫల్య నైపుణ్యాన్ని, మహిళలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణని మరింత దగ్గర చేయడానికి కట్టుబడివున్నారు.ప్రశాంత్ గ్రూప్ హాస్పిటల్స్ చైర్ పర్సన్ డాక్టర్ పి. గీత హరిప్రియ మాట్లాడుతూ 1996 నుంచి తమకు నెల్లూరు జిల్లాలోని కుటుంబాలతో మంచి అనుబంధం ఉందన్నారు. మా ఫెర్టిలిటీ సెంటర్ కు వచ్చిన దంపతులు పిల్లలతోనే తిరిగి ఇంటికి వెళతారు అని ఆమె వెంట అభిమాన చెప్పారుసేవలు మరింత విస్తరించేందుకు ఈ నెల్లూరులో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ సంహిత మోటూరి తదితరులు పాల్గొన్నారు

కూటమి ప్రభుత్వం: మంత్రి ఆనం

(మొదటి పేజి తరువాయి) ప్రత్యేకంగా మంత్రి ఆనం ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంగం మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణాలకు2.72 కోట్లు మంజూరైనట్లు మంత్రి ప్రకటించారు. త్వరలోనే టెండర్లు పూర్తిచేసిపనులు మొదలుపెడతామనిచెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ గ్రామాలకు ఏం కావాలో అన్నీ తెలుసుకునిఆయాప్రాంతాలను కోట్లాది రూపాయలు వెచ్చించి సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి :

విద్యుత్ పొదుపుతో పాటు ఆదాయాన్ని సమకూర్చే అనేక ప్రయోజనాలున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను ప్రజలకు చేరువ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు చెప్పారు. బీసీలకు కూడా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో పాటు 20వేలు రూపాయలుసబ్సిడీ అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గానికి పదివేల కనెక్షన్లు మంజూరు అయినట్లు చెప్పారు.ఈగొప్ప అవకాశాన్ని ప్రజలందరూ అవగాహనచేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆనం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, తాసిల్దార్ సోమ్లా నాయక్, స్థానిక నాయకులు చెన్నూరు మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి, కేశవచౌదరి, గిరినాయుడు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సందర్భంగా రక్తదాన శిబిరం



విశాలాంధ్ర-కందుకూరు : రాబోవు క్రిస్మస్ పండగ సందర్భంగా ఎవరైనా తమ చర్చిల వద్ద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి అని కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ఇచ్చిన పిలుపుమేరకు బ్లడ్ డొనార్స్ గ్రూపు సభ్యురాలు కందుకూరు సర్కిల్ ఆఫీసులో పనిచేసే స్వయానా రక్తదాత అయిన ఉమెన్ కానిస్టేబుల్ కంభం అనూష గారు కందుకూరులోని సంతోష్ నగర్ విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ చర్చి వారితో మాట్లాడి ఈరోజు చర్చి ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో చర్చి సభ్యులు ముఖ్యంగా మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ డాక్టర్ ఏ.ప్రతాప్ చర్చిలో రక్తదానం,నేత్రదానం, అవయవదానం గురించి మోటివేషనల్ మెసేజ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా విలియం కేరి చర్చి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అన్నారు. మొదటి సారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి చాలా చక్కగా ఆర్గనైజ్ చేసిన ఉమెన్ కానిస్టేబుల్ కంభం అనూష ని అభినందించారు. అలాగే చర్చిలో రక్తదానం నేత్రదానం అవయవదానం గురించి ఎంతో చక్కని మెసేజ్ ఇచ్చిన పాస్టర్ ప్రతాప్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఉమెన్ కానిస్టేబుల్ కంభం అనూష ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు మందులు పిచ్చికారి

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేపినాపి పరిధిలోని రేగడపల్లిలో ఆదివారం మలాథియన్ 25% డబ్ల్యు డిపి ఫోకల్ స్ప్రేయింగ్ ఇంటింటికి పిచికారి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, సబ్‌యూనిట్ అధికారి జె వెంకటేశ్వరరావు మరియువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి వద్దు నెల్లూరుజిల్లా ముద్దు

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో కలువాయి లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. దీక్షల్లో ఆదివారం ఏడిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలువాయి ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే ఈ నిర్ణయం అన్యాయం అని పేర్కొన్నారు. జిల్లా మార్పుతో సాధారణ ప్రజలకు, ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని ఆందోళనవ్యక్తం చేశారు.తమకు నెల్లూరుతో ఉన్న అనుబంధం దశాబ్దాల నాటి దైహిక, సామాజిక, ఆర్థిక సంబంధమని, ఒక రాజకీయ నిర్ణయం కోసం ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి, కలువాయి మండలాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా కొనసాగుతుందని, ప్రజల సహకారం మరింత విస్తరిస్తోందని జేఏసీ నాయకులు తెలిపారు.

సుపరిపాలనలో యాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: మద్దిగుంట సర్కిల్లో అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహ విష్కరణ కార్యక్ర మంలో, సుపరిపాలన యాత్రలో పాల్గొన్న రాపూరు మండల బిజెపి నాయకులు. రాపూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దూదల పెంచలయ్య, ప్రధానకార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం నాయుడు, మండల ఉపాధ్యక్షులు కరిపెం సుబ్రహ్మణ్యం, మాదిరెడ్డి ఆది రెడ్డి, అత్తి గోపాల్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సామర్ల జయసింహా, మరియు మండల బీజేపీ నాయకు లు పాల్గొన్నారు.

ఎన్సిసి 'ఏ ' సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-కావలి: కావలి వెంగళరావు నగర్ నందు ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల నందు ఈరోజు 2023-2025 బ్యాచ్ ఎన్సిసి క్యాడెట్స్ కు 'ఏ ' సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమమునకు విచ్చేసినటువంటి 18వ వార్డు తెలుగుదేశం ఇంచార్జ్ శానం హరి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్సిసి ద్వారా క్రమశిక్షణ అలవాటు చేసుకుని మంచి పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఎన్సిసి సర్టిఫికెట్లను ఉన్నత విద్యలోనూ, ఉద్యోగాలలోనూ అవకాశాలుగా మలుచుకుని తద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైనటువంటి ఎటువంటి సహాయాన్ని అయినా అందించే దానికి సంసిద్ధం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి శ్రీ మేధా జూనియర్ కళాశాల లెక్చరర్ ఐ.వి.ఫణి రాజ్ మాట్లాడుతూ ఎన్సిసి అంటేనే ఏఎన్ఓ కి చాలా పని ఉంటుందని, పేపర్ మరియు కంప్యూటర్ వర్క్ చాలా కష్టపడి చేయాలని, అలాంటిది పాఠశాలలో తన సబ్జెక్టులు తను బోధిస్తూ ఈ ఎన్సిసి పని కూడా చేస్తున్నటువంటి ఏఎన్ఓ సేవలను కొనియాడారు. విద్యార్థులు ఎన్సిసి ద్వారా క్రమశిక్షణ అలవాటు చేసుకొని, చెడు అలవాటులకు దూరముగా ఉండి మంచి పౌరులుగా అభివృద్ధి చెందాలని కోరారు. తరువాత ఎన్సిసి అధికారి తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ క్యాడెట్స్ లో దేశభక్తి ఉండాలని, 'ఏ ' సర్టిఫికేట్ తోనే ఆగిపోకుండా, అవకాశం ఉన్న వరకు 'బి ' మరియు 'సి ' సర్టిఫికెట్లు పొందే దానికి కళాశాలను ఎంచుకోవాలని, ఆర్మీలో, నేవీలో ఎటువంటి ఉద్యోగాలు ఉన్నాయో, ఎలా సేవలందించవచ్చునో, ఆయా పరీక్షలు ఎలా సన్నద్ధం కావాలనో కూలంకషంగా విద్యార్థులకు వివరించారు. తరువాత క్యాడెట్స్ కు 'ఏ ' సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మొత్తం ఎన్సిసి నావెల్ థర్డ్ ఆఫీసర్ టి. కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది..

సర్వేపల్లిలో రోడ్ల నిర్మాణానికి రూ.11.45 కోట్లు మంజూరు

09

ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారంలో సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు సర్వేపల్లి నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి 11.45 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అది తెలిపారు. ఆదివారం కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, శ్రీ కామాక్షి సమేత సిగ్గేశ్వర స్వామి ఆలయాల ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో సోమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయం వద్దకు రాగానే ఈవో గిరి కృష్ణ పూజారులు ఆయన మహా కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలోఅధ్వానంగా మారిన ముత్తుకూరు మామిడి పూడి రోడ్డు నిర్మాణానికి రూ.2.16 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు.21 కిలోమీటర్ల మేర రూ.11.45 కోట్లతో ఐదు రోడ్ల పనులు చేయబోతున్నాం అని తెలిపారు.అదానీ ఫౌండేషన్ కృష్ణపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వహించ్ందంతో పాటు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.2100 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో అధ్వానంగా మారిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో కొత్త రూపు వేస్తున్నామన్నారు. కృష్ణపట్నం లో ఆలయానికి తమ ప్రభుత్వం హాయంలోని తొమ్మిది కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్న రు. అయితే కాంట్రాక్టర్ ఆలయ నిర్మాణానికి సరిగా చేయలేదన్నారు అందువల్ల గర్భగుడిలో బయట వర్షం పడినప్పుడు ఊరు స్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు దేవుని కార్యక్రమం అంటే ముందుంటాడని నిధులను సద్వినియోగం చేస్తాడని తెలిపారు.. పాలక మండల సభ్యులుగా ఎన్నికైన వారందరూ ఆలయ అభివృద్ధి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ధర్మ కర్తల మండలి చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం సొసైటీ చైర్మన్ ప ల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ సన్నారెడ్డి కల్పనా రెడ్డి,నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చిన్న బాబిరెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, ఆలూరు విష్ణువర్ధన్ రావు, మునునూరు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, పేర్ నేటి రామ్మోహన్ రెడ్డి, పబ్బా రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, రాగాల శివకృష్ణ, సతీష్ నాయుడు దండు శ్రీనివాస్ , కరిముల్లా, పెంచలయ్య, బాబు నాయుడు, శోభన్, రమేష్, జనార్దన్, మహేష్ ,బోలిగర్ల శ్రీనివాసులు, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు సంక్షేమ పథకాలపై

అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో గిరిజనులు పేదరికంతో విద్యా వైద్యానికి దూరంగా ఉంటూ నిరుపేదలుగా జీవిస్తున్నారని,ముఖ్యంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని జీవితంలో ఎదగాలని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలోని కొత్త గిరిజన కాలనీ నందు కుటుంబ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించినారు.ఈ సందర్భంగా చలికాలంలో గిరిజనులకు వస్త్రాలను అందజేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ కాలనీలలోని బడి బయట ఉన్న గిరిజన విద్యార్థులను పాఠశాలలకు పంపి విద్యాబుద్ధులు నేర్పించాలని తల్లిదండ్రులకు తెలిపారు ముఖ్యంగా గిరిజన కాలనీలో మైనర్ బాలికలకు వివాహాలు జరగకుండా నివారించాలని అలాగే బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని యువతి యువకులకు 18 మరియు 21 వయసు నిండేవరకు ఆగి తదనంతరం వివాహాలను నిర్వహించాలని తెలిపారు. గిరిజన కాలనీలకు సామాజిక భవనాలను, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేయాలని కోరారు. మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ డేనియల్ బాబ్జి పాల్గొని గిరిజనులకు సేవలు అందించినారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కత్తి చెంచులక్ష్మి జయంపు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ: ఎస్ఈ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విద్యుత్ భవన్‌లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రమీడియాతో మాట్లాడుతూ, జాతీయ ఇంధన పొదుపువారోత్సవాలు 2025 సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రజల్లో ఇంధన పొదుపు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నేడు విద్యుత్ భవన్ నుండి కస్తూరిబా కళాక్షేత్రం వరకు ఇంధన పొదుపు ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ర్యాలీని గౌ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సోమవారం జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 4.00 గంటలకు జిల్లాలోని విద్యుత్ శాఖకు చెందిన అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు ఈ ర్యాలీలోపాల్గొనివిజయవంతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా, జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో వినియోగదారులకు అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులోభాగంగాజిల్లావ్యాప్తంగా ముఖ్య కూడళ్లు, ఇంధన పొదుపు సందేశాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్లను ప్రదర్శించడం, అలాగే రెవెన్యూ కలెక్షన్ సెంటర్లలో వినియోగదారులకు పాంప్లెట్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా, విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే విద్యుత్ పొదుపు అలవాట్లుపెంపొందించేందుకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ వంటి పోటీ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని డివిజన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు ఇంధన పొదుపు విలువను అవగాహన చేసుకొని సమాజానికి సందేశం ఇవ్వగలరని పేర్కొన్నారు. రైతులకు సంబంధించి కూడా విద్యుత్ వినియోగంలో పొదుపు, భద్రతా చర్యలు, సమర్థవంతమైన విద్యుత్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా శక్తి వనరులను కాపాడుకోవచ్చని సూచించారు. జన విజ్ఞాన కేంద్రం ప్రతినిధులతో కలిసి జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇంధన పొదుపు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ప్రజలంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ఇంధన పొదుపును తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం పిలుపునిచ్చారు.

పొదలకూరులో ఇక ప్రతి రోజూ గైనకాలజీ సేవలు

విశాలాంధ్ర - పొదలకూరు శారదా హాస్పిటల్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో పొదలకూరు శ్రీకర్ హాస్పిటల్ నందు సోమవారం నుంచి ప్రతి రోజూ గైనకాలజిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ శోభారాణి డి జి ఓ ప్రతి రోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గైనకాలజీ సేవలు అందిస్తారని చెప్పారు. సంతానలేమితో బాధపడుతున్న వారు, స్త్రీల సమస్యలు, కాన్పులు, గర్భకోశ వ్యాధులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించనున్నారు. పొదలకూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఆనంను కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లా నుంచి తిరుపతి జిల్లాకు మరియు ఆత్మకూరు డివిజన్ నుంచి గూడూరు డివిజన్ కు మారుతున్న తరుణంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల సమస్యలను కలువాయి మండల కూటమి నాయకులు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - పొదలకూరు: దశాబ్దాల కాలాన్ని వెనక్కి తిప్పినట్లుగా, స్నేహం స్మృతులు ఒకే వేదికపై కలిసిన దృశ్యం పొదలకూరులో కనిపించింది. పట్టణంలోని ఏఎన్ఎల్ కళ్యాణ మండపంలో ఆదివారం 1986-87 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల భారీ సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది.విద్యార్థి జీవితంలో కలిసి చదువుకున్న సహపాఠులు దశాబ్దాల విరామం తర్వాత మళ్లీ ఒకే వేదికపై కలుసుకోవడంతో సభంతా భావోద్వేగ వాతావరణం నెలకొంది. చదువుల రోజుల్లో కలిసి గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. గురువుల కృషి, వారి బోధనల వల్లే ఈరోజు తాము జీవితంలో స్థిరపడగలిగామని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు మరింత బలపడ్డాయి.స్నేహం,ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ సమావేశం పొదలకూరులో ఒక చిరస్మరణీయ.ఈ సమావేశంలో గురువుల సేవలను స్మరించుకొని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంకు స్నేహితులందరిని ఒకే వేదికకు తీసుకొని వచ్చిన పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, చలమయ్య,ప్రసాద్. హరికృష్ణ.. మహమ్మద్, రామయ్య .సురేష్, వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు తదితరులకు తోటి స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు విద్యా ఉపకారణాల పంపిణీ

విశాలాంధ్ర-కావలి: చిడిపోతు యలమందయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు హరి బాబు ఆ సిరిపురం ప్రాథమికోనాత పాఠశాల విద్యార్థులకు 30000 రూపాయలు విలువచేసే విద్యా ఉపకారణాలు, పలకలు, నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, తదితర వస్తువులను తమ తండ్రి అయిన చిడిపోతు య లమందయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు మరియు టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన విద్యా ఉపకారణాలను హరిబాబు అందించటం సంతోషంగా ఉంది అని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు నళిని గ్రేస్, భాస్కర్ నారాయణ, శ్రీనివాసులు నాయుడు, మంజువాణి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు దయాకర్ నాయుడు, జాలరావు మరియు ట్రస్ట్ ప్రతినిధులు బూచి మధు సూదన రావు, శామ్యూల్ పాల్గొన్నారు.

జిల్లా వీవర్స్ వింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా: గిద్దంటి

విశాలాంధ్ర-మనుబోలు: నెల్లూరు జిల్లా వైకాపా పార్టీ విభాగంలో చేనేత కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నన్ను గుర్తించి ఎంపిక చేసిన జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మనుబోలు కోదండరాంపురం చెందిన గిద్దంటి రమణయ్య ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలులో నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. వైకాపా చేనేత విభాగంలో తనకు ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని

విద్యుత్ వినియోగదారుడు ఉత్పత్తిదారుడు కావాలి:సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు విద్యుత్ను ఉపయోగించుకుంటున్న వినియోగదారుడు సోలార్ విద్యుత్తు ప్యానల్ పెట్టుకుని తనకు కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేయడమే కాకుండా మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మడం వల్ల కొంత లాభం పొందే అవకాశాలు ఉంటాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గింజల పొదుపు వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై సోలార్ విద్యుత్ ను సబ్సిడీపై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు అన్న రు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్తును ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే విధంగా ప్రతి ఒక్కరు తయారు కావాలని చెప్పడం జరిగిందన్న రు. ఎస్ సి, ఎస్టిలకు ఉచితంగా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. బీసీలకు 78 వేల రూపాయలు సబ్సిడీ కేంద్రం ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయలు అదనంగా ఇస్తుందన్నారు. మూడు కిలోవాట్ సోలార్ పరికరాలకు సబ్సిడీ ఫోను వినియోగదారుడు ఒక లక్ష 20 వేల రూపాయలను పెట్టుకుంటే మూడు కిలో వాట్ సోలార్ విద్యుత్ పరికరాలను ఇంటి పైభాగాన అమర్చడం జరుగుతున్నాను. ఈ కార్యక్రమంలో ఏఈ అక్బర్, లైన్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, నాయకులు రామ్మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, రాగాల శివకృష్ణ పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

యూరియా గోలతో నాయకుల గరం గరం

విశాలాంధ్ర-జలదంకి: మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం వాడి వేడిగా జరిగింది. యూరియా గోలతో నాయకులు ఎవరి పన్నానవాళ్లు సొసైటీ తీరుపై ఎక్కుపెట్టారు. మండలం అంతా కలసి ఒకటే సొసైటీ అయిన, సొసైటీ కి బిల్డింగ్ లేదని, ఒకచోట ఇవ్వాల్సిన యూరియా మండలం అంతా లారీలు హిస్టారీతిన వ్యవహరిస్తూ సరిగా అందటం లేదని నాయకులు సొసైటీ తీరును ఎండగట్టారు. జలదంకి ఉప సర్పంచ్ కూరపాటి మాల కొండారెడ్డి పంచాయతీ రాజ్ డి ఈ తీరును ఎండగట్టారు. అలాగే జలదంకిలో పారిశుద్ధ్య వ్యవస్థ లోపాలను గురించి ఎంపిటిసి మాధవరావు ప్రశ్నించగా, అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. అన్నవరం ఎంపీటీసీ మాధవరెడ్డి రోడ్ల వెంబడి ఉన్న పేడ కుప్పలను తీసి వేయించాల్సిందిగా పంచాయతీ అధికారులను కోరారు. ఆదివారం కావడంతో అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. వ్యవసాయ పనులు కావడంతో ప్రజా ప్రతినిధులు కూడా దుమ్మా కొట్టారు. మొత్తం మీద సర్వసభ్య సమావేశం మమ అనే రీతిలో సాగింది. సమావేశానికి ఎంపీపీ వెంకటరమణయ్య అధ్యక్షతన వహించగా, ఎంపీడీవో బ్రహ్మయ్య, సొసైటీ అధ్యక్షులు కరియావుల అప్పలనాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

మేయర్ పదవికి పొట్లూరి స్రవంతి రాజీనామా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగర కార్పొరేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి రాజీనామాకు సంబంధించిన ప్రకటన చేసిన మేయర్ స్రవంతి అధికారికంగా జిల్లా కలెక్టర్ ని కలిసి రాజీనామా పత్రాన్ని అందిస్తానన్న మేయర్మేయర్ గా రాజీనామా చేసినా ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడిచారు. తనను మేయర్ని చేసిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.గిరిజన బిడ్డనైన నన్ను ఉన్నత పదవిలో కూర్చోబెట్టారు జగన్ మోహన్ రెడ్డి.అయితే తనను కుట్రతో మేయర్ పీఠం నుంచి తొలగించేప్రయత్నంచేస్తున్నారు కాబట్టి తానే పదవి నుండి తప్పుకుంటాను అన్న స్రవంతి జయవర్ధన్ తన రాజీనామా లేఖనుజిల్లాకలెక్టర్ సమర్పిస్తానని అయితే తాను కేవలం మేయర్ పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని కార్పొరేటర్ గా కొనసాగుతానని ఆమె తెలిపారు.నాకు నెల్లూరు మేయర్ గా అవకాశం కల్పించినటువంటి మాజీ ముఖ్యమంత్రి వై.స్ జగన్మోహన్ రెడ్డి కి, ఇప్పటివరకు నాకు సహాయసహకారాలు అందించిన నెల్లూరు నగర కార్పొరేటర్లకు, ప్రజాప్రతి నిధులకు, గిరిజన దళిత బి సి మైనారిటీ నాయకులకు, నెల్లూరు నగర ప్రజలకు, మీడియా మిత్రులకు అందరికి పేరుపేరునా కృత్షతలు. గత కొన్ని రోజులుగా జరుగుతున్నా జరుగుతున్నా పరిణామాలు అందరికి తెలిసినదే, ఇటువంటి అనివార్య పరిస్థితులలో నెల్లూరు మేయర్ బాధ్యత కు రాజీనామా ఇవ్వాలని నిర్ణయిచుకున్నాను. మీ అందరి ఆశీస్సులు నాకు ఉంటాయి అని ఆసిస్తూనాను. గిరిజన బిడ్డ అయిన తనను ఎదుర్కోలేక కొందరు కుట్రలు చేస్తున్నారని, తనకు మద్దతు ఇస్తున్న కార్పొరేటర్లను బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు.ఈ పరిణామం నెల్లూరు రాజకీయాల్లోకలకలం రేపింది. ఈ పరిస్థితులలో తానే స్వచ్ఛందంగా మేయర్ పదవికి మాత్రమే రాజీనామా సమర్పిస్తున్నది ఆమె తెలిపారు.

మతోన్మాద మనవాద కార్పొరేట్ విధానాలపై

వామపక్షాల పోరాటం

విశాలాంధ్ర-కందుకూరు : ఉలవపాడు,వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ శిక్షణా తరగతులు ఈరోజు కందుకూరు యుటిఎఫ్ ఆఫీసులో జరిగాయి.ఈ శిక్షణా తరగతులకు ప్రాంతీయ కమిటీ నాయకులు ఎస్.డి.గౌస్ బాషా ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. హిందూ మతోన్మాద ప్రభావం పై మాట్లాడారు. రెండోదఫా అధికారంలోకి వచ్చిన బిజెపి కార్పొరేట్ అనుకూల అవలంబిస్తున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4లేబర్ కోడ్ లుగా మార్చింది అన్నారు. కార్మికులు తమ సమస్యలపై పోరాటం చేసేందుకు సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు, కనీస వేతనాల కోసం పోరాడే హక్కులు లేకుండా చేసిందన్నారు. కార్మిక చట్టాలపై పోట్లాడకుండా మనుషుల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. రాబోయే కాలంలో మనమంతా మానవాదంను ఎదిరించి మానవతా

వాదం కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య మాట్లాడుతూ పచ్చని పంటలు పండే మా భూములు ఇవ్వమని భూసేకరణకు వ్యతిరేకంగా కరేడులో జరిగిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ పోరాటంలో సిపిఎంతో పాటు కలసి నడిచిన ఉద్యమకారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, మూడు పంటల పండే భూములను ఇండోసోల్ కంపెనీకి కట్టబెట్టడం దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల ఉద్యమంతో ఇండోసోల్ వెనక్కి పోవాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో సిపిఎం ప్రాంతీ కమిటీ నాయకులు కత్తి సుజాత,వీసం.విజయ్, సాదు చెన్నకేశవులు, కత్తి లలితమ్మ, సిహెచ్ ఇందిరావతి,మల్లవరపు అంకమ్మరావు, గంజి ప్రసాద్, గొల్ల పోతు శివకుమార్, జి ప్రసన్న కుమార్, టి.సుజాత,ఎస్. కే మీరాసా తదితరులు పాల్గొన్నారు.